ప్రజాశక్తి

శుక్రవారం 3 మే 2024 8 పేజీలు


తిరుపతి

చిత్తూరు

'వాన'జల్లు.. ఊరడిల్లు..!



మండు వేసవిలో కురిసింది వాన
ఉక్కబోత నుంచి ఊపిరి పీల్చుకున్న జనం
చిత్తూరు జిల్లాలో ఈదురుగాలులు, వడగళ్లు

ప్రజాశక్తి - రామచంద్రాపురం, తవణంపల్లి, రామకుప్పం

మండు వేసవి.. ఉష్ణోగ్రత 46 డిగ్రీలకు చేరుకుంది. రికార్డులను బద్దలు కొడుతోందన్న వార్తలు.. భరించలేని ఉక్కపోత.. వడగాలులు.. రోడ్డుపై నడవలేని పరిస్థితి.. అలాగని ఇంట్లోనూ ఉక్కపోత భయంకరం.. 'వర్షసూచన' జిల్లాకు ఇన్నాళ్లూ లేకపోవడంతో జనం బెంబేలెత్తిపోయారు.. వాన కోసం ఎదురు చూశారు. ఈ తరుణంలో గురువారం మధ్యాహ్నాం ఒక్కసారిగా వర్షం కురిసింది. దీంతో పిల్లలు వానా వానా వల్లప్ప.. అంటూ రోడ్లపై చిందులేశారు. తొలకరి జల్లుగా ప్రారంభమై ఓ మోస్తరుగా కురిసింది. ఎండ తీవ్రతలో కొంతమేర ఉపశమనం

2 లో

రామకుప్పంలో నేలవాలిన అరటిచెట్లు

పింఛన్ 'పోట్లు'

వెదురుకుప్పంలో వృద్ధుడు మృతి
బ్యాంకుల వద్ద ఎండలో భారీ క్యూలైన్లు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఎన్నికల కోడ్ ఏమో గాని పింఛన్ పంపిణీ వృద్ధుల చావుకొచ్చింది.. గత నెల ఏప్రిల్ ఒకటో తేదీ సచివాలయాల వద్ద పంపిణీ చేయడం, అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా నలుగురైదుగురు ఎండ వేడికి చనిపోవడం జరిగింది. దీంతో ఈ నెల మే ఒకటో తేదీ మంచంలో లేవలేని వారికి మాత్రమే సచివాలయ సిబ్బంది ఇంటి

2 లో

లైన్లో నిల్చో లేకపోతున్నా: సపారు మునెమ్మ, పచ్చికాపల్లం, వెదురుకుప్పం మండలం

బాధ్యతగా విధులు నిర్వహించాలి

జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బంది భాధ్యతగా విధులు నిర్వహించి, ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో గురువారం సార్వత్రిక ఎన్నికల 2024 పై తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు రెండో విడత శిక్షణ ఇచ్చారు. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ ఐఏఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ రూపొందించిన సూచనలు, నిర్ణయాలను అందరూ పాటించాలని, ఎన్నికల రోజు ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాల్లో మీకు కేటాయించిన ఎన్నికల విధులను బాధ్యతతో నిర్వహించాలని, ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రిసైడింగ్ అధికారులు పి.ఓ డైరి, పి.ఓ రిపోర్ట్ ఎప్పటికప్పుడు ఎన్నికల రోజు నమోదు చేయాలన్నారు. తిరుపతి ఎన్నికల రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ ఐఏఎస్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో భాధ్యతలు నిర్వహించే అధికారులు 12వ తేది తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కళాశాల వద్దకు వచ్చి మీ పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవియంలను, వివి ప్యాట్లను, మిగతా సామాగ్రి అన్నింటిని స్వాదీనం చేసుకోవాలని, 13వ తేది పోలింగ్ రోజు ఉదయం 5 గంటలకు పోలింగ్ కేంద్రాల్లో సిద్దంగా వుండాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభించి, సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ సాగుతుందని, పోలింగ్ విధులు మనమంతా సమన్వయంతో సజావుగా సాగేలా పని చేద్దామని తిరుపతి ఎన్నికల రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ ఐఏఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అవగాహన ట్రైనర్ చంద్రమౌళి, అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒకే రాష్ట్రం... ఒకే రాజధాని..

చంద్రగిరి యువగళంలో నారా లోకేష్ ఉద్ఘాటన

జనరల్‌పేజీ లో

(మొదటి పేజీ తరువాయి)

పింఛన్ పాట్లు

వద్దకు తీసుకొచ్చి డబ్బులు ఇస్తారని, మిగిలిన వారికి డైరెక్ట్‌గా బ్యాంకు అకౌంట్లలో పడుతుందని చెప్పారు. ఈ నిర్ణయం వృద్ధులు పొయ్యి నుంచి పెనంపై పడినట్లయ్యింది.. అకౌంట్లలో వేసేసి అధికార యంత్రాంగం ప్రశాంతంగా ఉంది. అయితే అక్కడనుంచి వృద్ధుల పాట్లు మొదలయ్యాయి. మండుటెండలో వృద్ధులు బ్యాంకుల వద్దకు ఉదయం 9 గంటల నుంచి బయల్దేరి వెళ్లి మధ్యాహ్నం వరకూ క్యూలైన్లలో వేచి ఉండి, పింఛన్ డబ్బులు తీసుకోవడం కనిపించింది. చాలాచోట్ల బ్యాంకుల వద్ద భారీ క్యూలైన్లు దర్శనమిచ్చాయి. కొంతమంది పింఛన్ లేకపోతే పోయింది, మళ్లీ వచ్చి తీసుకుంటానని వెనుదిరిగిన వారూ లేకపోలేదు. ఏదిఏమైనా ఈ నాలుగైదు రోజుల పాటు బ్యాంకుల వద్ద వృద్ధుల ప్రయాస అధికారుల నిర్లక్ష్యమేనని చెప్పవచ్చు. 1-5 తేదీల్లో ఇంటి ఇద్దకే వచ్చి ప్రతి వృద్ధునికి పింఛన్ ఇచ్చి ఉండొచ్చు. ప్రతినెలా ఒక వాలంటీర్ చేసే పని సచివాలయ సిబ్బంది ఎందుకు చేయలేరన్న ప్రశ్న వృద్ధుల్లో వినిపిస్తోంది. ఏదిఏమైనా నాలుగైదు రోజుల పాటు బ్యాంకుల వద్ద వృద్ధుల పాట్లు వర్ణనాతీతమే.

గిరిజన కాలనీ గోపాలయ్య మృతి

వెదురుకుప్పం...కార్వేటినగరం మండలం పద్మసరస్సు గిరిజన కాలనీ వాసి గోపాలయ్య (68) మృతితో విషాదం నెలకొంది. మామిడి తోటకు కాపలా ఉంటూ బతుకు జీవనం సాగిస్తున్నాడు. మే ఒకటో తేదీ తనకు రావాల్సిన పింఛన్ డబ్బుల కోసం గ్రామంలోకి వస్తూ మార్గమధ్యంలో ఎండ వేడి తాళలేక పడిపోయాడు. చుట్టుపక్కల జనసంచారం లేకపోవడంతో ఎవరూ గుర్తించలేదు. దీంతో ప్రాణాలు కోల్పోయారని కుటుంబసభ్యులు తెలిపారు. జీడీనెల్లూరు వైసిపి అభ్యర్థి కృపాలక్ష్మి నివాళి అర్పించారు. ఈ పాపం టిడిపిదని మండిపడ్డారు. ఎంపిపి లతా బాలాజీ, సర్పంచి ధనంజయవర్మ నివాళి అర్పించినవారిలో ఉన్నారు. **జీడీనెల్లూరులోనూ** పింఛన్ డబ్బు బ్యాంకు అకౌంట్లకు జమ చేయడంతో బ్యాంకులకు పాస్‌పుస్తకాలు, ఆధార్ తీసుకుని పండుటాకులు బ్యాంకులకు వెళ్లారు. ఎండ తీవ్రతకు తట్టుకోలేక కొంతమంది వెనుదిరిగి వెళ్లడం కనిపించింది. అధికారులు స్పందించి పింఛన్ డబ్బు నేరుగా లబ్దిదారులకు ఇవ్వాలని కోరుతున్నారు.

బంగారుపాళ్యంలో.. మండలంలో 27 సచివాలయాలు, 41 పంచాయతీల పరిధిలో 11 బ్యాంకులు ఉన్నాయి. మండల కేంద్రంలో ఏడు బ్యాంకులు ఉన్నాయి. బండ్లదొడ్డి, తుంబపాళ్యం గ్రామాల నుంచి మండల కేంద్రానికి దాదాపు 20 కిలోమీటర్ల దూరం ఉంది. దీంతో ఉదయాన్నే బయల్దేరి వెళ్లి బ్యాంకుల వద్ద పడిగాపులు కాశారు. కొందరికి ఇంకా బ్యాంకు ఖాతాల్లో నగదు పడలేదని సిబ్బంది చెప్పడంతో ఉసూరుమంటూ వెనుదిరిగారు. ఏ బ్యాంకులో పడిందో తెలియక కొంతమంది అన్ని బ్యాంకులనూ చుట్టే పరిస్థితి. గతంలో ఇంటి వద్దకే తెచ్చి పింఛన్ అందించేవారని, ఎన్నికల కోడ్ ఉందని ఒక్కో నెల ఒక్కో విధంగా మారుస్తూ తమను ఇబ్బందులు పెడుతున్నారని 'ప్రజాశక్తి'కి తెలిపారు.

పుత్తూరు టౌన్‌లో... స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద మండుటెండలో భారీ క్యూలైన్లతో వృద్ధులు కనిపించారు. కనీసం తాగేందుకు నీళ్లు సౌకర్యం కూడా లేదని కొంతమంది వాపోయారు. నేరుగా సచివాలయ సిబ్బంది ఇంటికి వచ్చి ఇచ్చి ఉంటే తమకు ఈ ఇబ్బంది ఉండేది కాదని పేర్కొన్నారు.

పూతలపట్టులో.. తవణంపల్లిలో వృద్ధులు, వికలాంగులు బ్యాంకుల ముందు మండుటెండలో అష్టకష్టాలు పడుతూ పడిగాపులు కాశారు. ఇంటి దగ్గరకే వచ్చే పింఛన్‌ను ఇలా నడివీధిపాలు చేశారని ఎంపిపి పట్నం ప్రతాపరెడ్డి, మాధవరం రవిరెడ్డి, సతీష్‌రెడ్డి తదితరులు మండిపడ్డారు.

కేవీబీపురంలో.. సప్తగిరి గ్రామీణ బ్యాంకు వద్ద మండుటెండలో వృద్ధుల నిరీక్షణ కనిపించింది. బ్యాంకుల వద్ద భారీ క్యూలైన్లు కనిపించాయి. కనీసం టెంట్లు వేసి నీడ కనిపించిన పరిస్థితి కూడా లేకుండా పోయింది. ఇళ్ల వద్దనే పింఛన్ ఇవ్వకుంటే, కార్యాలయాల వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. **పాకాలలో..** స్టేట్‌బ్యాంక్ వద్ద వికలాంగుల కోసం అనారోగ్య సమస్యలు తలెత్తకుండా షామియానా, మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేసింది. బ్యాంకు యాజమాన్యం సానుకూలంగా స్పందించడం వల్ల కొంతమేర వృద్ధులకు ఇబ్బందులు లేకుండా పింఛన్ తీసుకెళ్లారు.

(మొదటి పేజీ తరువాయి)

లభించింది. బంగారుపాళ్యం మండలంలోనూ గురువారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో తేలికపాటి చిరుజల్లులు పడ్డాయి. వేసవి తాపానికి ఉపశమనం కలిగిందని జనం ఆనందం వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లాలో ఈదురుగాలులకు ఇళ్ల రేకులు ఎగిరిపోయాయి. అరటిచెట్లు నేలకూలాయి. తవణంపల్లిలో చింతచెట్టు మాను రోడ్డుపై పడి కొంతసేపు వాహనాలకు అంతరాయం కలిగింది. వడగళ్ల వాన మామిడిపంటను ఇబ్బందులకు గురిచేసింది.

తిరుమలలో గురువారం కురిసిన వాన తీవ్ర వేడిని తగ్గించింది. అడపాదడపా మెరుపులు, ఉరుములతో దాదాపు 30 నిమిషాల పాటు వర్షం కురుస్తుండగా, కొండలు మొత్తం మబ్బులతో కూడిన ఆకాశంతో చల్లగా మారాయి. వేడిగాలులు వీస్తున్న యాత్రికులు వాతావరణం చల్లగా మారడంతో సంతోషం వ్యక్తం చేశారు. కొండల దిగువన కూడా పరిసర ప్రాంతాల్లో వర్షం కురిసింది. తిరుపతిలో ఉష్ణోగ్రత 45 డిగ్రీలకు పెరగడం గమనార్హం. ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోన్న సమయంలో వర్షాలు అధిక ఉష్ణోగ్రత నుండి చాలా ఉపశమనం ప్రజలకు అందింది.

Format C-1

(For candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September,2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **Vadingadu Munaswamy Thomas S/o V.Prakasam,4-40,Near CSI Church Allagunta ,Annur Post, Karvetinagarm Mandal,Chittoor Dist,A.P**

Nameof political party : **Telugu Desam Party**

Name of Election : **Andhra Pradesh Legilative Assembly General Elections**

*Name of Constituency : **171-Gangadara Nellore Assembly Constituency(SC)**

I,**Vadingadu Munaswamy Thomas** candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

A. Pending Criminal cases

S. No	Name of the Court	Case No and Date	Status of the Case(s)	Section (s) of acts concerned and brief Description of offences
1	Mahila Court Chennai,	FIR No.1418/ 2017 K-1 Sembium Police Station, S.C.No.97 of 2019.15.10.2017	Investigation Pending.	Section 341, 324, 307, 109 I.P.C Allegation with respect to Attempt of murder
2	City Civil Court, Sessions Judge, Magalir, Neethimandram	FIR No.1420/ 2017 K-1 Sembium Police Station, Chennai 06.10.2017	Investigation Pending.	Section 341, 294(b), 336, 392, 397, 506 (2) IPC Allegation with respect to Criminal intimidation.
3	Mahila Court Chennai,	FIR. 1561 of 2017, K-1 Sembium Police Station. 01.11.2017	Investigation Pending.	Section 341, 294(b), 336, 392, 397, 506 (2) IPC Allegation with respect to Criminal intimidation.
4	V Metropolitan Magistrate Court, Egmore, Chennai	FIR No. 454 of 2018 K-8 Arumbakam. 26.09.2018	Investigation Pending.	Section 354C, 354D, 506 (i) IPC Allegation with respect to outrage of modesty.
5	Magistrate Court, Puttur.	FIR No.74/ 2023 Karvet Nagar Police, Station, Chittoor District. 07.04.2023	Closed	151 Cr.P.C. To prevent the commission of cognizable offence.
6	Addl Junior Civil Judge Court cum Magistrate Court, Tirupati	Crime No. 325/2019 East Police Station, Tirupati	Investigation Pending.	Section 420 IPC

B. Details about cases of conviction for criminal offences

S. No	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/- VADINGADU MUNASWAMY THOMAS,MLA Contesting Candidate
171- Gangadara Nellore Assembly Constituency(SC)

సంక్షేమాభివృద్ధికే మరోసారి అవకాశం ఇవ్వండి

చంద్రగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

ప్రజాశక్తి - క్యాంపస్ : సంక్షేమాభివృద్ధికే మరోమారు అవకాశం ఇవ్వాలని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. తిరుపతి రూరల్ మండలం పరిధిలోని వేదాంతపురం, చిగురు వాడ పంచాయతీలలో మన ఊరికి – మన మోహిత్‌ను గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. పూతలపట్టు – రేణిగుంట జాతీయ రహదారి నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ వేదాంతపురంలో పలువీధుల మీదుగా సాగింది. మోహిత్ రెడ్డి బైక్ నడుపుతూ యువతలో ఉత్సాహాన్ని నింపారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా స్థానిక ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం జగనన్నకే ప్రజాశీస్సులు మెండుగా ఉందన్నారు. సంక్షేమ ప్రదాత రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందన్నారు. సంక్షేమాభివృద్ధికే మరోమారు అవకాశం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 13వ తేదీ నిర్వహించే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కోరారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - రామకుప్పం: కర్ణాటక మద్యాన్ని ద్విచక్ర వాహనంలో అక్రమంగా రవాణా చేస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు రామకుప్పం ఎస్ఐ శివకుమార్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని వీర్ణమల గ్రామానికి చెందిన కనకరాజు 12 బీరు బాటిల్స్‌ను ద్విచక్ర వాహనంలో తరలిస్తుండగా పట్టుకున్నారు. నిందితున్ని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి బైక్ స్వాధీనం చేసుకుని అతనిని రిమాండ్‌కి తరలించామన్నారు.

గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి ప్రచారం

ప్రజాశక్తి - ఓజిలి : రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయం సాధిస్తాయని ప్రముఖ పారిశ్రామికవేత్త గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని బట్లకనుపూరు పంచాయతీ పరిధిలోని దేవుని వారి కండ్రిగలో ప్రముఖ పారిశ్రామికవేత్త గున్నంరెడ్డి మధుసూదన్ రెడ్డి , బచ్చల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలన్నా , పల్లెటూర్లు అభివృద్ధి చెందాలన్నా టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరారు. గున్నం సేవ ట్రస్ట్ నుండి ఇప్పటికే పలు గ్రామాల్లో విద్య, మంచినీటి సౌకర్యం కార్యక్రమాలు చేపడతారని ప్రజల అభివృద్ధి కోసం టిడిపిలో చేరానని తెలిపారు. టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ , ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు ను అధిక మెజార్టీతో గెలిపించుకుని అభివృద్ధికి తోడ్పాటు అందిం చా లని ఓటర్లకు అభ్యర్థిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు .

ప్రచారం నిర్వహిస్తున్న గున్నంరెడ్డి మధుసూదన్‌రెడ్డి

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: PUTTUR
E.A.No. 97/2023, E.P.No. 81 /2022
O.S.No.197/2018

Between:-
D. Devid ......Petitioner/D.Hr.
And:-
P.C.S. Gandhi . .....Respondent/J.Dr.

NOTICE TO RESPONDENT/JUDGMENT DEBTOR No.1.

To, Pamuru Chandra Sukla Gandhi @ PCS Gandhi, S/o P. Chengaiah, previously residing at Govindhappa Naidu Kandriga Village, Narayanavanam Mandal, now residing at D.No.25/105/4, Sai Nagar, Near RDM Theater, Puttur town and Mandal, Tirupati district.

Sir,

Please take notice that the petitioner/decree holder filed the above E.A. against respondent/judgment debtor for amend the execution petition schedule boundaries for serial no.1 and 2 in item no.1 of E.P. schedule properties in the above case. The said E.A. is posted to 10-05-2024 for your appearance. If you have got any objections you may appear on 10-05-2024 at 10.30 A.M. either in person or through your conusel and file your objections. In the event of your failure, the matter will be decided exparte.

Hearing date: 10-05-2024.

Sri K. PURUSHOTHAM, M.A., B.L.,
Advocates for petitioner/D.Hr, PUTTUR.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (HON'BLE 1 ADILL DIST JUDGE) :: AT NIZAMABAD

O.P. No. 404 of 2023

Between:-
Jaffar Khan ...Petitioner
And
Mr.Sanmugam and another ... Respondents

To:
Mr.Sanmugam S/o. Dharmalingam, aged 38 years, Owner cum Driver of Lorry bearing No. AP-03-TA-3876 R/o. H.No.3-51, Ontillu, Chittoor Murakambattu, Chittoor Urban, Chittoor District, Andhra Pradesh State 517127.

Whereas, the above petitioner has filed a petition for grant of compensation U/sec.166 (1)(a) of M.V.Act, before this Court. Several times notices sent to you were returned un-served.

Take notice that the above case is posted on 20-06-2024. for your appearance. You are hereby directed to appear in person or through a pleader before the said Court on 20-06-2024 the matter will be decided in your absence. at 10.30 a.m., failing which

(BY ORDER OF THE COURT)

M.KRISHNA REDDY
Advocate,
Nizamabad.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (HON'BLE 1 ADILL DIST JUDGE) :: AT NIZAMABAD

O.P. No. 388 of 2023

Between:-
Barakathulla Khan and others ...Petitioners
And
Mr.Sanmugam and another ...Respondents

To:
Mr.Sanmugam S/o. Dharmalingam, aged 38 years, Owner cum Driver of Lorry bearing No. AP-03-TA-3876 R/o. H.No.3-51, Ontillu, Chittoor Murakambattu, Chittoor Urban, Chittoor District, Andhra Pradesh State 517127.

Whereas, the above petitioner has filed a petition for grant of compensation U/sec.166 (1)(C) of M.V.Act, before this Court. Several times notices sent to you were returned un-served.

Take notice that the above case is posted on 20-05-2024 for your appearance. You are hereby directed to appear in person or through a pleader before the said Court on 20-05-2024 the matter will be decided in your absence. at 10.30 a.m., failing which

(BY ORDER OF THE COURT)

M.KRISHNA REDDY
Advocate
Nizamabad

నియోజకవర్గ ప్రజలకు అండగా మధుసూదన్‌రెడ్డి: బియ్యపు శ్రీవాణి

ప్రజాశక్తి -రేణిగుంట: శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు తోడుగా మైనార్టీలకు అండగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి నిలిచారని ఆయన సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి పేర్కొన్నారు. గురువారం రేణిగుంట గ్రామపంచాయతీ పరిధిలోనీ రాజమాత కళ్యాణ మండపం వెనుక బాలాజీ కాలని, జ్యోతి నగర్, అన్నై నగర్, ఆర్ఈ క్వార్టర్స్ సిబిఐడి కాలని, భగత్ సింగ్ కాలని, రజక కాలని, గాంధీ కాలని, పద్మా థియేటర్ వెనుకవైపు ఎన్నికల ప్రచారం వైసిపి శ్రేణులతో కలిసి బియ్యపు శ్రీవాణి రెడ్డి గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తిరుమలరెడ్డి, డిసిసి బ్యాంక్ మాజీ ఛైర్మన్ సిద్దాగుంట సుధాకర్ రెడ్డి, తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండల సభ్యులు పన్నీరుకాల్వ శ్రీధర్ రెడ్డి, ఎంపీపీ కలపాటి హరి ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి సంధ్యారాణి, బాబ్జి రెడ్డి, మండలాధ్యక్షుడు గంగారి రమేష్, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, వైసిపి సీనియర్ నాయకుడు జువ్వల దయాకర్ రెడ్డి, పట్టణ సర్పంచ్ నగేషం, ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ రసూల్, ముస్లిం మైనారిటీ మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ అహ్మద్, వైస్ ఎంపీపీ సుజాత, బుజ్జమ్మ, అసాన్ సాహెబ్, రిహాన్, జాన్ బాబు, శ్రీకాంత్ వెంకటరమణ, ఈశ్వరి, గిరి, రాజేంద్ర వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

Format C-1

Declaration about Criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **K. KRUPA LAKSHMI, W/o. A.V. ANIL KUMAR**

Name of the political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

(Independent candidates should write “independent” here)

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

*Name of constituency : **171 - GANGADHAR NELLORE (SC) CONSTITUENCY**

I, **K. KRUPA LAKSHMI** (name of the candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

S.No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Junior Civil Judge Court, Puttur	FIR No.41/ 2024, Karvetinagaram Police Station, Chittoor	Trail	Ss.341, 290,188, R/W 34 of IPC penalizes the dishonour of any cheque which has been issued in the discharge of the whole or part of “ any debt or other liability”. And the liability of the guarantor and principal debtor is co-extensive.

(B) Details about cases of conviction for criminal offences

S.No.	Name of Court & date(s) of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
NOT APPLICABLE			

K. KRUPA LAKSHMI,
171 - GANGADHAR NELLORE (SC) CONSTITUENCY

పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి

ప్రజాశక్తి- వెంకటగిరి: మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో గురువారం పలువురిని పరామర్శించారు. పట్టణం లోని12 వార్డుకు చెందిన ఉపాధ్యా యుడు వరికుంట ప్రసాద్ ఇటీవల మరణిం చారు. వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల ను, 15వ వార్డులో జడపల్లి లోకేష్ గౌడ్, పుత్త గోపి, సత్య నారాయణ ఇంటికి వెళ్లి వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. మాడా వెంకట సుబ్బయ్య ఇటీవల మరణించారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుమారుడు వేణు గోపాల్‌ను పరామర్శించారు. పుత్త సుబ్బ రాయుడు ఇటీవల మరణించారు. అతని కుమా రుడు పుత్త సత్యనారాయణ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. 13వ వార్డులో వనం వెంకటరణయ్య ఇటీవల మరణించాడు. అతని ఇంటికి వెళ్లి వారి కుమారులు సురేంద్ర, చంద్రలను పరామర్శించారు. కలవలపూడి పెంచలయ్య ఆరోగ్యం సరిలేదని తెలుసుకొని ఆయన ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. బతినిపట్ల రాజారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైె నట్లు తెలుసుకుని ఆయన ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

పలువురిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి రాజ్యలక్ష్మి

సత్యవేడు అభివృద్ధికి ప్రత్యేక కృషి: రమేష్‌బాబు

ప్రజాశక్తి - సత్యవేడు: తనకు అధికారం ఇస్తే సత్యవేడు పట్టణ అభివృద్ధికి చొరవ తీసుకుంటానని స్వతంత్ర అభ్యర్థి యాతాటిలి రమేష్ బాబు హామీ ఇచ్చారు. గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యవేడు పట్టణంలో మెరుగైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. బస్టాండు అభివృద్ధి , ఇరుకు రోడ్ల విస్తరణ, శ్రీకాళహస్తి రోడ్డు మార్గం చివర బస్సు షెల్టర్, చెన్నై రోడ్డు మధ్యలో బస్ షెల్టర్ నిర్మాణం చేస్తానని తెలిపారు. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో బస్సుల కోసం ప్రయాణి కులు కూర్చోవడానికి స్థలం లేక ఇబ్బందులు పడు తున్నట్లు తాను గుర్తించానన్నారు. మహిళలు మరుగు దొడ్ల సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారని తనను గెలిపిస్తే పలు వీధుల్లో అధునాతన మరుగుదొడ్ల సౌకర్యం కల్పిస్తానని తెలిపారు.

IN THE COURT OF THE ADDL.SENIOR CIVIL JUDGE OF TIRUPATI
E.P.NO.27/2018,
O.S.NO.828/2014

P.S.Kumar **Decree-Holders**
V/s
R.S.Subha @ SA Anna Murthy and Others
Judgment-Debtors

NOTICE TO J.Dr NO.4

Whereas the decree Holder has made an application to the court for execution of decree in the above matter for attachment of death benifits. Hence the Hon'ble Court order for notice to J.Dr. No.4. Hence please be present on 10.05.2024 at 10.30am before the above said court either in person or through your advocate, failling which in your absence the matter will be decided as exparte.

//By order of the Court//
G.TIRUMALA REDDY,
Advocate, Tirupati
Cell: 9963918447

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
శుక్రవారం 3
మే 2024

సార్వత్రిక రణభేరి

మీకు తెలుసా..?



• గురువును ఓడించిన శిష్యుడు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాజకీయాల్లో చిత్ర విచిత్రాలు జరుగుతుంటాయి. అప్పటివరకు ఎంతో సఖ్యతగా ఉండిన వారి మధ్య విభేదాలు వస్తాయి.. శత్రువులు కూడా ఒకటి అవుతుంటారు.. 1983లో ఎన్‌టీ రామారావు మొదటిసారి ముఖ్యమంత్రి అయ్యారు. మంత్రివర్గంలో కీలకంగా ఉండిన నాదెండ్ల భాస్కర్‌రావు గవర్నర్ వద్ద మెజార్టీ నిరూపించుకుని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దీనిపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు జరిగాయి. తర్వాత ఎన్టీ రామారావు తిరిగి ముఖ్యమంత్రి అయ్యారు. 1985లో ఆయన అసెంబ్లీని రద్దుచేసి మధ్యంతర ఎన్నికలకు పిలుపునిచ్చారు. అప్పటివరకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా ఉండిన అద్దూరు దశరథ రామిరెడ్డికి టికెట్ ఇవ్వలేదు. శ్రీకాళహస్తి మున్సిపాలిటీలో బిజెపి తరపున గెలిచి కౌన్సిలర్గా ప్రాతినిధ్యం వహిస్తుండిన సత్రవాడ మునిరామయ్యకు పార్టీ టికెట్ ఇవ్వడం జరిగింది. మునిరామయ్య అప్పటి వరకు తాటిపర్తి చెంచురెడ్డి శిష్యరికంలో ఉన్నారు. ఆయన వద్ద రాజకీయ మెలకువలు నేర్చుకున్నారు. ఆ ఎన్నికల్లో మునిరామయ్య టిడిపి అభ్యర్థిగా పోటీ చేయగా తాటిపర్తి చెంచురెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీకి దిగారు. గురు శిష్యుల మధ్య పోటీ రసవత్తరంగా సాగింది. ఆ ఎన్నికల్లో మునిరామయ్య 89ఓట్ల మెజార్టీతో గెలిచారు. అయితే ఈ ఎన్నిక చెల్లదంటూ తాటిపర్తి చెంచురెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. మునిరామయ్య నామినేషన్ వేసేనాటికి రైల్వే కాంట్రాక్టర్‌గా ఉన్నారని ఆయన ఎన్నిక చెల్లదని వాదించడం జరిగింది. దీంతో 1987లో మునిరామయ్య ఎన్నికను హైకోర్టు కొట్టి వేసింది. 1988 జనవరిలో ఉప ఎన్నికలు జరిగాయి.

చంద్రగిరిలో గెలవలేకనే ఒంగోలుకు పరార్

'హలో లోకేష్' కార్యక్రమంలో నారా లోకేష్

ప్రజాశక్తి -తిరుపతి బ్యూరో, రామచంద్రపురం (చంద్రగిరి):

'హలో లోకేష్' కార్యక్రమంలో మాట్లాడుతున్న నారా లోకేష్

సిట్టింగ్ ఎంఎల్ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చంద్రగిరిలో గెలవలేకనే ఒంగోలుకు పరారయ్యారని, 2019 ఎన్నికల్లో ఒక్క కుప్పం తప్ప,మిగిలిన అన్ని స్థానాలూ వైఎస్ఆర్ కాంగ్రెస్‌కు ఇచ్చారని, చంద్రగిరికి ఒక్క పరిశ్రమను తెచ్చారా? అని నారా లోకేష్ ప్రశ్నించారు. 'ఒకే రాష్ట్రం ఒకే రాజధాని... అభివృద్ధి వికేంద్రీకరణ టిడిపి లక్ష్యం' అని నారా లోకేష్ ఉద్ఘాటించారు. జరుగు జగన్ జరుగు.. నెలలో ప్రజాప్రభుత్వం వస్తోందన్నారు. చంద్రగిరిలో తాను పాదయాత్ర చేసినప్పటి నుంచి యువగళం సభతో వాతావరణం మారిపోయిందన్నారు. చంద్రగిరిలో గురువారం 'హలో లోకేష్' కార్యక్రమం జరిగింది. చంద్రగిరిలో జరిగిన యువగళం సభకు ప్రముఖ ఔత్సాహిక పారిశ్రామికవేత్త, 30కి పైగా నూతన ఆవిష్కరణలు చేసిన డాక్టర్ పవన్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ నారా చంద్రబాబునే కాదు, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసిన ఘనత చిత్తూరు జిల్లాదన్నారు. చంద్రబాబును ముసలోడు ముసలోడు అంటున్నాడని, జగన్‌మోహన్‌రెడ్డి వంగి కొబ్బరికాయ కొట్టగలడా, పది కిలోమీటర్లు నడవగలడా, స్టూల్ లేకుండా బస్సు దిగగలవా, ప్యాలెస్ నుంచి బయటకు రాని ముసలోడు జగన్ అని అన్నారు. చంద్రబాబు హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్‌గా ఉండేదని, ప్రస్తుతం జగన్‌రెడ్డి పాలనలో గంజాయి,

కోడికత్తి, గులకరాయి, కంపెనీలు తరమడం, పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధరలు పెంచడంలో సైకో జగన్ నంబర్ వన్ అని అన్నారు. జగన్ హయాంలో రాజధాని లేని అనాథ రాష్ట్రంగా మారిందన్నారు. సెల్‌కాన్, బ్లూస్టార్ ఏసీలు మేడిన్ చిత్తూరు జిల్లా అని, టిసిఎల్, డిక్సిన్, సెల్‌కాన్ పరిశ్రమల్లో 50వేల మంది పనిచేస్తున్నారన్నారు. నందమూరి తారక రామారావు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు హయాంలో రెండు డిఎస్‌సిల ద్వారా 30వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, 2019లో ఒక్క అవకాశం అని మాయమాటలు చెబితే మోసపోయామన్నారు. అమరరాజా ఉండి ఉంటే 20వేల మందికి ఉద్యోగాలు వచ్చి ఉండేవన్నారు. 2019లో ఒక్క కుప్పం మినహా అన్ని స్థానాల్లోనూ వైసిపిని గెలిపించారని, ఒక్క కంపెనీ, ఒక్క ఉద్యోగం ఇచ్చారా? అని నిలదీశారు. చిత్తూరు జిల్లాలో పాపాల పెద్దిరెడ్డి ఉన్నాడని, ల్యాండ్, మైన్, వైన్ దేన్నీ వదలడన్నారు. జిల్లాలో స్వేచ్ఛ లేదని, క్యాన్సర్‌లా పెద్దిరెడ్డి నాశనం చేస్తున్నాడని, మార్చి 13న ఓటు ద్వారా రేడియేషన్ ఇవ్వడానికి ప్రజలంతా సిద్ధంగా ఉండాలన్నారు. టిడిపి, జనసేన, బిజెపి తొలి సంతకం మెగా డిఎస్‌సి అన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తామని, నిరుద్యోగ భృతి మూడువేలు ఇస్తామన్నారు. చంద్రగిరిలో ఓడిపోతానని తెలిసే ఒంగోలుకు చెవిరెడ్డి పారిపోయాడన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్, అసెంబ్లీ అభ్యర్థి పులివర్తి నానిలను గెలిపించాలని పిలుపునిచ్చారు.

సాంకేతిక విప్లవం..!

- ఈవీఎంలతో సులభతరంగా ఓటు హక్కు
- తనిఖీల వివరాల నమోదుకు ఈఎస్ఎంఎస్ యాప్
- సామాన్యుడి అరచేతిలో ఈసీఐ యాప్ అస్త్రాలు

ఎన్నికలంటే బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు గుర్తొస్తాయి. బ్యాలెట్ పత్రాల్లో పార్టీ గుర్తులపై స్వస్తిక్ గుర్తు వేసి ఓటేస్తారు. ఈ క్రమంలో పార్టీ గుర్తుపై వేసిన స్వస్తిక్ గుర్తు ఏ మాత్రం తేడా వచ్చినా ఆ ఓటు చెల్లదు. లెక్కింపు కూడా ఇబ్బందే. ఇదంతా గతం. నూతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తరువాత అన్ని సులభమే. బ్యాలెట్ బాక్సుల స్థానంలో కేంద్రం ఎన్నికల సంఘం ఈవీఎంలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఓటు కచ్చితంగా సులభంగా వినియోగించుకొనే విధానం అందుబాటులోకి వచ్చింది. తద్వారా లెక్కింపు కూడా అతి త్వరగా పూర్తవుతుంది. గత ఐదేళ్ల ముందు జరిగిన సార్వత్రిక ఎన్నికలప్పుడు ఉన్న విధానాలు మరింత ఆధునీకరించి సామాన్యుడి చేతిలో అన్ని వివరాలు ఉండేలా చర్యలు తీసుకొంది. పూర్తి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చింది. ఎన్నికల నిర్వహణ, అభ్యర్థుల పూర్తి వివరాలు, ఓటరు జాబితా, అక్రమాలను అరికట్టేందుకు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ సామాన్యుడి అరచేతికి సాంకేతిక అస్త్రాలను అందించింది.

ప్రజాశక్తి-పూతలపట్టు:

మొన్నటి వరకు స్వస్తిక్ గుర్తు వేసి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేవారు. ఈ కారణంగా చెల్లని ఓట్లు ఎక్కువగా కనిపించేవి. నిరక్షరాశులయిన ఓటర్లు పార్టీల గుర్తుపై స్వస్తిక్ ముద్ర వేయడానికి ఇబ్బంది పడేవారు. కొందరైతే తెలియకుండా రెండు పార్టీ గుర్తులపై ముద్ర వేసేవారు. ఇలాంటి వాటిని ఎన్నికల అధికారులు చెల్లని ఓట్లుగా తొలగించేవారు. ప్రస్తుతం వచ్చిన సాంకేతికతలో భాగంగా ఈవీఎంలలో ఇలాంటి తప్పిదాలు కనిపించవు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు సమయంలో అధికారులు ప్రతి బ్యాలెట్ పత్రాలను పార్టీ ఏజెంట్లకు చూపించి పెట్టెలో వేసి కట్టగట్టి ఓట్ల లెక్కింపు చేసేవారు దీనిద్వారా సమయం అధికమయ్యేది. పొరపాటున ఒక పెట్టిలో వేయాల్సిన బ్యాలెట్ పత్రాన్ని మరో పెట్టిలో వేస్తే సంబంధిత పార్టీ ఏజెంట్లు వెంటనే ఆ అధికారి ఆ పార్టీకి కొమ్ముకాస్తున్నాడని రాద్ధాంతం చేసేవారు. సాంకేతిక పరిజ్ఞానంతో వచ్చిన ఈవీఎంలతో ఇలాంటి ఇబ్బందులు కనిపించవు.

వెబ్ కాస్టింగ్

పోలింగ్ సజావుగా సాగుతుందా లేదా తెలుసుకునేందుకు ఎన్నికల సంఘం వెబ్ కాస్టింగ్‌ను తీసుకొచ్చింది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు అమరుస్తారు. కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌లో చూడవచ్చు. ఎక్కడైనా అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదులు వస్తే ఆ దృశ్యాలను పరిశీలించే అవకాశం ఉంది వెబ్ కాస్టింగ్ను మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

సామాన్యుడి చేతికి అస్త్రం..

ప్రలోభాలను కట్టడి చేసేందుకు క్షేత్రస్థాయిలో ప్లేయింగ్ స్క్వాడ్ లాంటి తనిఖీ బృందాలు పనిచేస్తాయి. కొన్ని పార్టీల వాళ్లు వారి కళ్ళుగప్పి కూడా పంపకాలు చేస్తుంటారు. ఈ క్రమంలో సామాన్య ప్రజలు సైతం డబ్బు, మద్యం ఇతర ప్రలోభాలపై ఫిర్యాదు చేసేందుకు సి బివిజిల్ యాప్ ను తీసుకొచ్చారు. ఇది గత ఎన్నికల్లోనే ప్రవేశపెట్టారు. ఈసారి ఈ యాప్ ను మరింత అప్డేట్ చేసి సరికొత్తగా తీసుకొచ్చింది. ఎవరైనా నగదు పంపిణీ చేస్తుంటే లేదా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించి ప్రవర్తిస్తే లైవ్ ఫోటో వీడియో తీసి ఇందులో అప్లోడ్ చేయవచ్చు వెంటనే జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం చేరుతుంది నిబంధనలు ఉల్లంఘించిన వారి వద్దకు అధికారులు వచ్చి చర్యలు తీసుకుంటారు.

అప్లికేషన్లు..

అనేక ప్రయోజనాలు

ఈ దఫా ఎన్నికల సంఘం అనేక అప్లికేషన్లను తీసుకొచ్చింది. ఓటర్లు అభ్యర్థుల పోలింగ్ ఫలితాల వరకు వివిధ దశల్లో భిన్న వర్గాలకు ఉపయోగకరమైన ఈ ప్రక్రియ పారదర్శకంగా జరిగేందుకు అనేక యాప్‌లను ప్రవేశపెట్టింది. ఓటర్ పోర్టల్, ఎలక్టోరల్ ఓటర్, ఓటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ దివ్యాంగుల కోసం పర్సన్స్ విత్ డీజేపీటీస్ యాప్ పొలిటికల్ పార్టీ రిజిస్ట్రేషన్ ట్రాకింగ్ ఆన్లైన్ ఈవీఎం మేనేజ్మెంట్ సిస్టం ఎంసీసీ వాయిలేషన్ పోర్టల్, ఎన్ కోర్ స్క్రూ టిని అప్లికేషన్ ఇలా మొత్తంగా 20అప్లికేషన్లను ఎన్నికల సంఘం వివిధ దశల్లో ఉపయుక్తముగా తయారుచేసింది. అభ్యర్థులు నామినేషన్లు ఆన్లైన్లో సైతం వేసే అవకాశం ఉంది. ఇలా అన్ని దశల్లో సాంకేతికత కీలక భూమిక పోషిస్తుంది.

ఎప్పటికప్పుడు సమాచారం

ఎన్నికల్లో డబ్బు, మద్యం, కానుకల ప్రలోభాలను కట్టడి చేసేందుకు ఎన్నికల సంఘం ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో ఈసారి కొత్తగా ఎలక్షన్ సిజియర్ మేనేజ్మెంట్ సిస్టం అనే కొత్త అప్లికేషన్ను తీసుకొచ్చింది. ఎన్నికల ప్రక్రియలో తనిఖీలు చేసే అందరి అధికారుల వద్ద ఈ యాప్ ఉంటుంది డబ్బు, మద్యం, కానుకలు నిబంధనలకు విరుద్ధంగా పంపిణీ అవుతున్న వస్తువులే పట్టుకున్న సంబంధిత అధికారులు ఇందులో వివరాలు వెంటనే నమోదు చేయాలి. వెంటనే ఆ సమాచారం ఎన్నికల సంఘానికి చేరుతుంది తద్వారా ప్రలోభాల కట్టడికి పారదర్శకత సాధ్యం కావడానికి ఈ సాంకేతికతను మొదటిసారిగా ఎన్నికల్లో తీసుకొచ్చారు.

సీఎంను అందించిన వెంకటగిరి

నేదురుమల్లి జనార్దన్ రెడ్డి (ఫైల్ ఫోటో)

- రాజకీయ ఉద్దండుడు నేదురుమల్లి జనార్దన్ రెడ్డి
- పార్లమెంట్, రాజ్యసభ, శాసనసభ, శాసనమండలిల ద్వారా సేవలు
- భార్యాభర్తలకూ వెంకటగిరి నుంచి అవకాశం

ప్రజాశక్తి-డక్కిలి:

దివంగత మాజీ ముఖ్యమంత్రి నేదరుమల్లి జనార్దన్ రెడ్డి వెంకటగిరి నుండే పోటీచేసి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో వెంకటగిరి ఎంతో పేరు గాంచింది. ఆయన సతీమణి నేదురుమల్లి రాజ్యలక్ష్మి వెంకటగిరి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా పనిచేసే అవకాశం దక్కింది. రాష్ట్ర రాజకీయాల్లో వెంకటగిరి నియోజకవర్గంకి ప్రత్యేక స్థానం ఉంది. 1952లో పాదిలేటి వెంకటస్వామి రెడ్డి ఎమ్మెల్యేగా పని చేశారు. 1955లో ద్విసభ్య నియోజకవర్గంగా ఆవిర్భవించడంతో పాదిలేటి వెంకటస్వామి రెడ్డితో పాటు కమతం షణ్ముఖం(ఎస్సీ) ఎమ్మెల్యేలుగా పని చేశారు. 1956లో జరిగిన ఉప ఎన్నికల్లో అల్లం క్రిష్టయ్య ఏకగ్రీవంగా ఎన్నికై, మళ్లీ 1962లో జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి బి.చంద్రశేఖరంపై కాంగ్రెస్ అభ్యర్థిగా అల్లం కృష్ణయ్య పోటీ చేసి గెలుపొందారు. 1967, 1972 ఎన్నికల్లో ఓరేపల్లి వెంకటసుబ్బయ్య వెంకటగిరి ఎమ్మెల్యేగా పనిచేశారు. నియోజకవర్గ ఆవిర్భావం తొలినాళ్లలో దిసభ్య నియోజకవర్గం, అనంతరం 1962 నుంచి 1972 ఎన్నికల వరకుఎస్సీ రిజర్వుడ్‌గా ఉండి 1978లో జరిగిన ఎన్నికల్లో జనరల్‌గా మారింది. అప్పట్లో జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న గూడూరు నియోజకవర్గంకు చెందిన నల్లపురెడ్లు కన్ను వెంకటగిరిపై పడింది. 1978లోనల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, 1983లో నల్లపరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వెంకటగిరి నుంచి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. నల్లపు రెడ్లతో అప్పట్లో రాజకీయ విభేదాలు ఉన్న నేదురుమల్లి జనార్దన్ రెడ్డి 1983 ఎన్నికల్లో వెంకటగిరి రాజకీయాల్లో అరంగేట్రం అప్పుడే ఆవిర్భవించిన తెలుగుదేశం ప్రభంజనంతో చంద్రశేఖర్‌రెడ్డి (టిడిపి)పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 1989లో ఇక్కడి నుండే జనార్దన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొంది ముఖ్యమంత్రి పీఠం అధిరోహించారు. ఆయన సతీమణి 2004లో ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. అప్పటి నుంచి నేటి వరకు నేదరుమల్లి కుటుంబం వెంకటగిరిని వీడకుండా రాజకీయాలు నెరుపుతూ వస్తోంది. నెల్లూరు జిల్లా రాజకీయాలను కొన్నేళ్లపాటు నల్లపరెడ్లు, ఆనం కుటుంబాలు శాసిస్తూ వచ్చాయి. ఇందిరా గాంధీ కుటుంబానికి సన్నిహితుడిగా నేదురుమల్లి రాకతో జిల్లా రాజకీయాల్లో సమీకరణాలు మారిపోయాయి. ఇందిర నుంచి సోనియా వరకూ ఆయన మాటే చెల్లుబాటు అయ్యేది. నాలుగు దశాబ్దాలుగా జిల్లా రాజకీయాలను ఒంటి చేత్తో నడిపి ఎందరో నేతలకు రాజకీయ ఓనమాలు దిద్దించారు. అందుకే ఉమ్మడి నెల్లూరు జిల్లా రాజకీయాల్లో నేదురుమల్లిని పెద్దాయనగా పిలుస్తుంటారు.

నేదురుమల్లి రాజకీయ ప్రస్థానం ఇదీ..

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వాకాడు గ్రామంలో శేషమ్మ, సుబ్రమణ్య రెడ్డి దంపతులకు ఫిబ్రవరి 20, 1935న నేదురుమల్లి జనార్దన రెడ్డి జన్మించారు. ఆయన నెల్లూరులో బీఏ, బీఈడీ చదివారు. మే 25, 1962న రాజ లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వారికి నలుగురు కుమారులు ఉన్నారు. 2004లో ఆయన భార్య రాజ్యలక్ష్మి వెంకటగిరి నుంచి శాసనసభ్యురాలిగా మంత్రిగా పనిచేశారు. 1972లో రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన జనార్ధనరెడ్డి ఆరేళ్లపాటు కొనసాగారు. 1978లో రాష్ట్ర శాసనమండలిలో అడుగు పెట్టిన జనార్దన్ రెడ్డి 1978-83 వరకు రెవెన్యూ మంత్రిగా పని చేశారు. అప్పట్లోనే ఆయన పట్టాదారు పాసు పుస్తకాలను ప్రవేశపెట్టారు. 1989లో జరిగిన ఎన్నికల్లో వెంకటగిరి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1989-90 మధ్య కాలంలో విద్యుత్తు, అటవీ, వ్యవసాయ శాఖ మంత్రిగా వ్యవహరించారు. 1990లో మర్రి చెన్నారెడ్డి రాజీనామా చేయడంతో ముఖ్యమంత్రి పదవిని దక్కించుకున్నారు. రెండేళ్లపాటు ఆ పదవిలో కొనసాగిన ఆయన 1992లో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల కేపిటేషన్ ఫీజు వసూళ్లకు అనుమతి ఇవ్వడంపై ఇచ్చిన ఆదేశాలు వివాదాస్పదం కావడం హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ముఖ్యమంత్రి పదవిని వదులుకోవాల్సి వచ్చింది.1972లో రాజ్యసభ సభ్యుడిగా ఎంపికై ఆరేళ్లపాటు కొనసాగి ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) కార్యదర్శిగా నియమితులయ్యారు. 1978లో శాసనమండలి సభ్యుడుగా ఎంపిక యి రాష్ట్ర మంత్రివర్గంలో 1983లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే వరకు ఆయన పదవిలో ఉన్నారు.1988లో ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడిగా నియమితులయ్యారు. 1989లో, ఆయన రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. మరిచెన్నారెడ్డి రాజీనామా తర్వాత జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 1992లో రాజీనామా చేశారు. 1998 లో బాపట్ల నుండి12వ లోక్సభకు ఎన్నికయ్యారు. 1999లో నరసరావుపేట నుండి 13వ లోక్ సభకు తిరిగి ఎన్నికయ్యారు. ఈ కాలంలో ఆయన అనేక పార్లమెంటరీ కమిటీలలో సభ్యునిగా పనిచేశారు. 1999 నుండి మూడు సంవత్సరాల వరకు అత్యంత ముఖ్యమైన పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2004లో విశాఖపట్నం నియోజకవరం నుంచి 14వ లోక్ సభకు పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2009, 2010లో రాజ్యసభకు ఎంపికయ్యారు. దేశంలో అన్ని చట్టసభల్లో పనిచేసిన ఆయనకు నెల్లూరు ఎంపీగా ఎన్నికగావడం, కేంద్ర మంత్రిగా పనిచేయాలన్న కోరిక మాత్రం నెరవేరలేదనీ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తుంటారు.

నేడు 'పెద్దాయన' ఎస్సీవీ పుట్టినరోజు వేడుక

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు జన్మదిన వేడుకలు శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి నియోజకవర్గాల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరగనున్నాయి. ఆ మేరకు ఆయన అభిమానులు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. ఆయన రాజకీయ జీవితాన్ని 'ప్రజాశక్తి'కి వివరించారు. మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడును శ్రీకాళహస్తి ప్రజలు పెద్దాయనగా పిలుచుకుంటూ ఉంటారు. 'ఎముకలేని చేయి' తీరుగా ఆయన దాతృత్వ గుణాన్ని శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి నియోజకవర్గ ప్రజలు కొనియాడుతుంటారు. 2004లో ఎమ్మెల్యేగా గెలిచిన ఎస్సీవీ నాయుడు శ్రీకాళహస్తి రాజకీయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని లిఖించుకున్నారు. ముఖ్యంగా ఆయన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా 40 వేల మంది పేదలకు సొంతింటి కల నెరవేర్చారు. శ్రీకాళహస్తి ప్రాంత వాసుల తాగు, సాగు నీటి సమస్యను తీర్చేందుకు ప్రతిష్టాత్మక ఎస్ఎస్ కెనాల్, మల్లెమడుగు, బాలాజీ రిజర్వాయర్ ప్రాజెక్టులు ఎస్సీవీ హయాంలోనే రూపుదిద్దుకున్నాయి. అంతేకాకుండా శ్రీకాళహస్తి- రేణిగుంట పట్టణాలకు తాగినీటి సమస్య తీర్చేందుకు రూ.65 కోట్ల వ్యయంతో ఈ రెండు పట్టణాల మధ్య పైపులైను వేయించారు. శ్రీకాళహస్తి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు రింగ్ రోడ్డును నిర్మించారు. యానాదులకు ఉన్నత విద్య అందించడంలో భాగంగా కాలేజ్ ఆఫ్ ట్రైబల్ ఎక్సలెన్సీ కాలేజీని రాజీవ్ నగర్ వద్ద నెలకొల్పారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ఎస్సీవన్నా అంటూ సాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరికీ ఆపన్న హస్తం అందించి వారి ముఖాల్లో నువ్వులు నింపి పంపేవారు. వ్యాపారవేత్తగా, ఏ-1 కాంట్రాక్టర్ గా, స్టోన్ క్రషర్ అధినేతగా ఆయన ఈ మూడు నియోజకవర్గాల్లో గుడులు, బడుల నిర్మాణం కోసం ఇతోధికంగా విరాళాలు అందించారు. ప్రస్తుతం టిడిపిలో కీలక నేతగా వ్యవహరిస్తన్న ఎస్సివి నాయుడు రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం, నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయడం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు.

వలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: ఏర్పేడు గ్రామ పంచాయతీలో వాలంటీర్లు గురువారం ఆరుగురు రాజీనామా చేశారు. గతంలో ఐదు గురు రాజీనామా చేశారు. దీంతో ప్రస్తుతం రాజీనామాల సంఖ్య 11 కు చేరింది. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్ రెడ్డిని గెలిపించుకునేందుకు తామంతా ఉమ్మడిగా రాజీనామాలు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో తమకు గుర్తింపు , గౌరవం లభించాయని వారన్నారు. వాలంటరీ వ్యవస్థ పట్ల టిడిపి అధినేత జనసేనలు వక్ర భాష్యం చెప్పి ఇప్పుడు 10 వేల రూపాయలు వాలంటీర్లకు జీతాలు అందజేస్తామని చెప్పడం తమకు నమ్మకం కలిగించడం లేదని వారన్నారు ఎమ్మెల్యేగా బిఎఫ్ మధుసూదన్ రెడ్డిని గెలిపించుకునేందుకు తామంతా రాజీనామాలు సమర్పించినట్లు తెలిపారు. రాజీనామాలు ఎంపీడీవో గిడ్డయ్యకు అందించారు. వారిలో జడప్రోలు కర్ణ ,బొడుగు కళ్యాణ్, అక్కుపల్లి తేజ, బొడుగు స్వాతి, పి కుసుమ కుమారి, ఎం అనిత పాల్గొన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాలపేట మండలం పత్తి పుత్తూరు ఏఏడబ్ల్యూకు చెందిన పలు కుటుంబాలు టిడిపిలో చేరాయి. నగరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి ప్రకాష్‌ను వారు తమ గ్రామానికి ఆహ్వానించి 50 మంది మంది టిడిపిలో చేరారు. వారికి ఆ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ టిడిపి విజయానికి కృషిచేస్తే వారికి అండగా ఉంటానన్నారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడమాల పేట మండల అధ్యక్షుడు జానా వెంకటయ్య, జిల్లా నాయకులు ధనుంజయ నాయుడు, మహిళా మండల ప్రధాన కార్యదర్శి హైమావతి. జిల్లా నాయకురాలు. లక్ష్మీ ప్రసన్న, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైసిపి హయాంలోనే బహుజనులకు న్యాయం

శంకర్ నాయక్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): దశాబ్దాల కాలంగా బహుజనులకు ఎన్నడూ పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదని, వైసిపి హయాంలోనే 99 శాతం సంక్షేమ ఫలాలు మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందాయని గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో విలేకరులతో మాట్లాడుతూ సంక్షేమ ఫలాలను నేరుగా లబ్ధిదారుడికి చేరేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పారదర్శకమైన విధానాన్ని ఎంచుకొని లబ్ధిదారులకు మేలు చేశారన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం పూర్తి చేశారని, తిరుపతిలో ఎన్నడూ లేని విధంగా రెండు సంవత్సరాల కాలంలో మాస్టర్ ప్లాన్ రోడ్లు, సుందరీ కరణ చేసి తిరుపతికి వచ్చే యాత్రికులకు కొత్త అనుభూతి కలిగేలా భూమన అభినయ రెడ్డి కృషి చేశారన్నారు. ఇలాంటి అభివృద్ధి కొనసాగాలంటే వైసీపీని ప్రజలు మళ్ళీ ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మల్లికార్జున నాయక్, హనుమంత నాయక్, రాజు నాయక్ పాల్గొన్నారు.

చిత్తూరు ఓటర్లను స్థానికులుగా చూపొద్దు: నరహరిరెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతిలో కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు చిత్తూరు ఓటర్లను తిరుపతిలో స్థానికులుగా చూపే ప్రయత్న చేయడం సరికాదని వైసిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరహరిరెడ్డి సూచించారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ అభ్యర్థి అయిన తాను చేసే అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ స్థానిక ప్రజల మన్ననలు పొంది రాజ్యాంగబద్ధంగా జరిగే ఎన్నికల్లో గెలుపొందాలన్నారు. చిత్తూరు ఎమ్మెల్యేగా ఆరణి చేసిన అభివృద్ధిని వివరించకుండా స్థానికంగా విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం తగదన్నారు. తిరుపతిలో 20 మాస్టర్ ప్లాన్ రోడ్లను వేసి చేసిన అభివృద్ధిని వివరిస్తూ అభినయ్ రెడ్డి ప్రజల వద్దకు వెళు తున్నారన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో లీగ్ నాయకులు దొరబాబు, విజయ్ కుమార్, మోహన్ కుమార్, సోమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

వైసిపి రోడ్ షో

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంకటగిరి నియోజకవర్గంలోని రూరల్ మండలం పాళెంకోట గ్రామపంచాయతీలో గురువారం రోడ్ షో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తన తండ్రి జనార్ధన్ రెడ్డి , తల్లి రాజ్యలక్ష్మి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, తనను గెలిపిస్తే వారి కంటే ఇంకా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు కాల్తి రెడ్డి శ్రీనివాసులురెడ్డి, సీనియర్ నాయకులు కలిమిలి మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, సదానంద రెడ్డి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యం: సంజీవయ్య

ప్రజాశక్తి - ఓజిలి : సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా కిలివేటి సంజీవయ్య గెలుపే తమ లక్ష్యం అని పేర్కొన్నారు. మండల పరిధిలోని రాచపాలెం సర్పంచి ముప్పాళ్ళ శారదమ్మ , జెసిఎస్ కన్వీనర్ షేక్ ఖాదర్ బాషా , వైసీపీ సీనియర్ నాయకులు కొండూరు దామోదర్ రాజు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ ఖాదర్ బాషా, ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య , ఎంపి అభ్యర్థి మద్దెల గురుమూర్తిని గెలుపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి ప్రచారం

బుచ్చినాయుడు కండ్రిగ: బి ఎన్ కండ్రిగ మండలం కాంపాళ్యం ఎస్టి కాలనీలో టిడిపి అభ్యర్థి కోనేటి ఆదిమూలం, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ ని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల పార్టీ ఉపాధ్యక్షుడు, యూనిట్ ఇన్‌ఛార్జ్ మునిరాజా, సత్యవేడు నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వేదం వెంకటాచలం, బూత్ కమిటీ కన్వీనర్ మర్రి రవి యాదవ్ పాల్గొన్నారు.

కోట : కోట మండలంలోని సిద్ధవరం పంచాయతీలో టిడిపి కూటమి నాయకులు దువ్వూరు గిరిధర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు రామలింగారెడ్డి, పిండి వెంకటకృష్ణయ్య ఆధ్వర్యంలో గూడూరు టిడిపి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఇల్లకూరుపాడు గ్రామంలో టీడీపీ నాయకులు తాళి. వెంకటేశ్వర్లు,దామారపు. బాబు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కర్లపూడి రాంబాబు, జరుగుమల్లి కోటేశ్వరరావు, జరుగుమల్లి చెంచుకృష్ణయ్య పాల్గొన్నారు.

రఘురామకృష్ణ నామినేషన్‌పై ఈసీకి ఫిర్యాదు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: రఘురామకృష్ణమరాజు నామినేషన్ చెల్లుబాటు కాదని రాష్ట్ర ఎన్నికల అధికారికి తిరుపతికి చెందిన క్రిస్టియన్ జేఏసీ ఛైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్ ఫిర్యాదు చేశారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయం లోని ఎన్నికల కమిషన్ అదనపు ఎన్నికల ప్రధాన అధికారి పి కోటేశ్వరరావును గురువారం కలిసి వారు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆయన ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన వివరాలు అన్ని నిజమైనవి కాదన్నారు. అయనపై చర్యలు తీసుకోవాలని కోరారు.

FORMAT C-1

(For candidate to publish in Newspapers,TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors Vs. Union of India & Anr.)

Name and address of candidate: **K. MURALI MOHAN KALIKIRI, Son of ANNAIAH K KALIKIRI, D.No. 2-62 , Godugu Chintha Village, Venuthana Palle Post, Puthalapattu Mandal, Chittoor District, Pin 517112.**

Name of Political Party: **TELUGU DESAM PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election: **GENERAL ELECTION - 2024 (ASSEMBELY, ANDHRA PRADESH)**

*Name of Constituency: **173 - PUTHALAPATTU (SC)**

I, **K. MURALI MOHAN KALIKIRI** (Name of candidate) a condidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending criminal cases

Sl. No.	Name of the Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	I Addl. Judicial Magistrate of I Class Chittoor	F.I.R. No.140 of 2023 Dated: 27.07.2023 of Yadamari Police Station (Accused No.2) C.C.No.1581/2023	S.S.to Accused	Section 341 R/W 34 IPC
2.	II Addl. Judicial Magistrate of I Class Chittoor	F.I.R. No.118 of 2023 Dated: 06.08.2023 of Puthalapattu Police Station (Accused No.1) C.C. No.1652/2023	S.S.to Accused	Section 188, 341 R/W 34 IPC
3.	PRL Junior Civil Judge Cum Judicial Magistrate of I Class Chittoor.	F.I.R. No.198 of 2023 Dated: 31.08.2023 of Bangarupalyam Upgrade Police Station (Accused No.1) C.C. No.1941/2023	S.S.to Accused	Section 143, 341, 186, 505 (1) B, 506 R/W 149 IPC
4.	II Addl. Judicial Magistrate of I Class Chittoor	F.I.R. No.151 of 2023 Dated: 11.09.2023 of Puthalapattu Police Station (Aacused No.1) C.C.No.1853/2023	S.S.to Accused	Section 341, 427, 353, 506 R/W 34 IPC, 109 IPC Section 3 PDPPA
5.	II Addl. Judicial Magistrate of I Class Chittoor	F.I.R. NO.152 of 2023 Dated: 11.09.2023 of Puthalapattu Police Station (Accused No.1) C.C.No.1855/2023	S.S.to Accused	Section 341, 427, 353, 506 R/W 34 IPC, 109 IPC, Section 3 PDPPA
6.	II Addl. Judicial Magistrate of I Class Chittoor	F.I.R. NO.153 of 2023 Dated: 11.09.2023 of Puthalapattu Police Station (Accused No.1) C.C.No. 1858/2023	S.S.to Accused	Section 341, 427, 353, 506 R/W 34 IPC, 109 IPC, Section 3 PDPPA

ఉత్తమ విద్యార్థినికి సన్మానం

ప్రజాశక్తి -తొట్టంబేడు: పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన తొట్టంబేడు మండలం కాసరం పంచాయతీ కొండరాజులపల్లెకు చెందిన జోష్మిని గురువారం జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి సన్మానించారు. జోష్మిని అభినందించి ఆ బాలిక మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆ విద్యార్థినికి విద్యా సామగ్రి అందించారు. జోష్మి కుటుంబ సభ్యులు మస్తానమ్మ, పరశురామునిని కలవగుంట భరత్ రెడ్డి సన్మానించారు. జోష్మి విద్యకు ఏమైనా అవసరం ఉంటే తన సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇక ఇదే గ్రామానికి చెందిన ఇటీవల వివాహం అయిన నవీన్ ఇంటికి వెళ్లి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీరెడ్డి, సీహెచ్ వెంకటరామయ్య, వెంకటయ్య, రవి, పాండు, లక్ష్మయ్య, సుబ్రమణ్యం, సంతోష్, రాము, పరంధామ, మోతీష్, హేమంత్ రెడ్డి, సుబ్బయ్య పాల్గొన్నారు.

ఎర్రచందనం డిపోల తనిఖీ

రికార్డులు పరిశీలిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఎర్రచందనం ప్రైవేట్ డిపోలను టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తిరుచానూరు- పూడి మార్గంలో అటవీ శాఖ ద్వారా అనుమతులు పొందిన ధ్రువ ప్రొడక్ట్స్ ప్రైవేటు ఎర్రచందనం డిపోల్లో ఎర్రచందనం నిల్వలను, ఉత్పత్తులను రిజిస్టర్ లను ఎస్పీ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎర్రచందనం రవాణాకు అనుమ తించిన పర్మిట్లు, నిల్వలను రిజిస్టర్లలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఎలాంటి అక్రమాలకు తావి వ్వకుండా డిపో యాజ మా న్యం పారద ర్శకంగా వ్యవహ రిం చాలని సూచిం చారు. ఈ తనిఖీ ల్లో ఎస్పీ వెంట డీఎస్పీ చెంచు బాబు, శ్రీనివాస్, ఎఫ్ఆర్వో మురళి ఉన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి పట్టం కట్టండి: కిలివేటి

ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి -నాయుడుపేట:రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో పేదలకు,పెత్తందారులకు మధ్య జరుగుతున్న ఎన్నికల్లో గెలిచేది వైఎస్ జగన్మోహన్ రెడ్డేనని ప్రజలందరూ ఆయనకు పట్టం కట్టాలని సూళ్లూరుపేట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. నాయుడుపేట మండలం పండ్లూరు, కల్లిపేడు గ్రామాల్లో వైసిపి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో వైసిపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దెల గురుమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ప్రజలకు మంచి చేసిన జగన్ మోహ న్ రెడ్డిని మళ్లీ గెలిపించుకుంటే మన కష్టాలు పరిష్కార మవు తాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో నాయుడుపేట, మండల అధ్యక్షులు తంబిరెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి,ఏఎంసీ ఛైర్మన్ జనార్దన్ రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి కట్టా.సుధాకర్ రెడ్డి, ఎంపీపీ కురుగొండ్ల. ధనలక్ష్మి,మాజీ ఏఎంసీ ఛైర్మన్ ఒట్టూరు రాధా కిషోర్ యాదవ్, రాష్ట్ర మహిళా కార్యదర్శి రత్నశ్రీ, వైసిపి సీనియర్ నాయకులు కామిరెడ్డి, రాజారెడ్డి, తంభిరెడ్డి మోహన్ రెడ్డి, మెస్ భాస్కర్ రెడ్డి,పట్టణ యువజ న అధ్యక్షులు కౌన్సిలర్లు పాలేటి నాగార్జున పాల్గొన్నారు.

భూమన వ్యాఖ్యలు అవాస్తవం: దేవనారాయణ రెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): భూమన కరుణాకర్ రెడ్డి కార్పొరేటర్లకు కోట్లు ఇస్తామని ఆశ చూపారన్న అవాస్తవాలను మాట్లాడడం సరికాదని, కార్పొరేటర్లకు కోట్ల రూపాయలు ఇచ్చి గెలవాల్సిన అవసరం తమ అభ్యర్థి ఆరణి శ్రీనివాసులుకి లేదని, ప్రజలు ఎప్పుడో తమ అభ్యర్థికి సైలెంట్ ఓటింగ్ చేయడానికి సిద్ధమయ్యారని టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మబ్బు దేవ నారాయణ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ ఎన్నికల్లో కార్పొరేటర్లుగా ఎలా ఎన్నికయ్యారో ప్రజలందరికీ తెలుసని, కార్పొరేటర్లు వైసీపీ అభ్యర్థి కోసం ప్రచారం చేస్తే తమకు ఇంకా మంచిదే అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ వారు నామినేషన్లు దాఖలు చేస్తే ఎర్రచందనం, బయట రాష్ట్రాల మద్యం, గంజాయి ఉంచి అధికార బలంతో పీడీ యాక్ట్ కేసులు బనాయిస్తామని బెదిరించి బలవంతపు నామినేషన్ల ఉపసంహరణలు చేయించారన్నారు. ప్రణాళిక బద్ధంగా ఆరణి శ్రీనివాసులు చేస్తున్న ఎన్నికల ప్రచారాలను అడ్డుకోవడం, కవ్వింపు చర్యలకు పాల్పడడం చేస్తున్నా రన్నారు. భూమనను నమ్ముకున్న వారు బరితెగింపు అరాచకాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ సమావేశంలో నాగరాజు యాదవ్, మూర్తి యాదవ్, విజయ భాస్కర్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, రవికుమార్, ఉమా రాయల్ పాల్గొన్నారు.

వైయస్సార్ విద్యార్థి విభాగం ప్రచారం

ఎస్వి యూనివర్సిటీలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్ఆర్ విద్యార్థి విభాగం నాయకులు

ప్రజాశక్తి - క్యాంపస్ : ఎస్వి యూనివర్సిటీ అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్ వైయస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఎస్వి యూనివర్సిటీలో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌కి, ఎంపీ అభ్యర్థి గురు మూర్తి గెలుపునకు మద్దతుగా ప్రభుత్వ ఉద్యోగస్తులు ఈనెల 5న జరిగే పోస్టల్ బ్యాలెట్ లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని గురువారం ప్రచారం నిర్వహించారు. యూనివర్సిటీ ప్రకాశం భవన్ , నేచురల్ సైన్స్ భవన్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్, మైక్రో బయాలజీ ,జువాలజీ, బయో కెమిస్ట్రీ, అన్ని డిపార్ట్మెంట్లు లో ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్, ఎంప్లాయీస్‌ను కలిసి రానున్న ఎన్నికల్లో ఓటు వేసి భూమన అభినయ్ ని, ఎంపీ గురుమూర్తిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్ రెడ్డి, ముని, చందు, గౌతమ్, ప్రసన్న, కలందర్, లిఖిత్, పవన్, బోస్ ప్రణదీ పాల్గొన్నారు.

నూకతోటి రాజేష్ ప్రచారం

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేసి చూపారని సత్యవేడు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి 'నూకతోటి రాజేష్' అన్నారు. బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని, కంచన పుత్తూరు, నేరిని, కరకంబట్టు, కారని మిట్ట వెస్ట్‌వరవత్తూరు ప్రాంతాలలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతకు ముందు ప్రచారానికి వచ్చిన రాజేష్‌కు స్థానిక వైసిపి జేఏసీ కన్వీనర్ ఏలూరు రాకేష్, కంచన పుత్తూరు మాజీ సర్పంచ్ గడి తొట్టి గురవయ్య ఆధ్వర్యంలో స్వాగతం పనికి, సర్వమత ప్రార్థనలు నిర్వహించి ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం ప్రతి గడపకు వెళ్లి జగనన్నను మళ్లీ గెలిపించి ముఖ్యమంత్రి ని చేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జగనన్న చేసిన అభివృద్ధిని, మంచిని గుర్తుంచు కోవాలని కోరారు. ఈ ఎన్నికల్లో తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దెల గురుమూర్తి, సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను గెలిపించాలని ఆయన కోరారు. కంచన పుత్తూరు జై భీమ్ ఫౌండేషన్‌కు చెందిన కొందరు యువకులు నూకతాటి రాజేష్, జి గురవయ్య, ఏలూరు రాకేష్ ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో వైసిపి ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తంబిరెడ్డి కృష్ణారెడ్డికి నివాళి

నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-నాయుడుపేట: టిఎంఆర్ విద్యాసంస్థల అధినేత మనోహర్ రెడ్డి తండ్రి విశ్రాంత కో-ఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ కృష్ణారెడ్డి మృతికి పలువురు నేతలు నివాళులర్పించారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న తంబిరెడ్డి కృష్ణారెడ్డి బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు కన్ను మూశారు. సమాచారం తెలుసుకున్న నెల్లూరు, తిరుపతి జిల్లాల విద్యా సంస్థల అధినేతలు వ్యాపారులు, నాయకులు ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సంతాపం తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పరసా వెంకట రత్నం, మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం, సూళ్లూరపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, మాజీ ఏఎంసి ఛైర్మన్ శిరసనంభేటీ విజయభాస్కర్ రెడ్డి, ఏఎంసి ఛైర్మన్ తంబి రెడ్డి జనార్ధన్ రెడ్డి, మాజీ ఎన్డి సిసిబి డైరెక్టర్ కలికి మాధవ రెడ్డి, టిడిపి నేత ఉగ్గు మూడు భాస్కర్ రెడ్డి, నవో దయ హైస్కూలు కరస్పాం డెంట్ పద్మనాభ రెడ్డి, విజన్ హైస్కూల్ కరస్పాం డెంట్ సురేష్ రెడ్డి, పలువురు నాయకులు, అధికారులు, నాయుడుపేట పట్టణంలోని మనోహర్ రెడ్డి నివాసానికి చేరుకుని కృష్ణారెడ్డి భౌతిక దేహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. మనోహర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. గురువారం సాయంత్రం నాయుడుపేట స్వర్ణముఖి నది ఒడ్డున ఆయన అంత్యక్రియలు నిర్వహిం చారు.

గిరిజన పక్షపాతి చంద్రబాబు

-డాయంఉమేష్ రావు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : గిరిజనుల నిజమైన పక్షపాతి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అని టిడిపి బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా యం ఉమేష్ రావు కొనియాడారు. గురువారం పట్టణం లోని జయరామారావు వీధిలో టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకా లను, కలిగే ప్రయోజనాలను ప్రజలకు తెలిపారు. రాబోయే ఎన్నికలలో శ్రీకాళహస్తి నియోజక వర్గ ఎమ్మెల్యేగా బిజెపి, జనసేన బలపరచిన టిడిపి కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

6th conti...

7.	II Addl. Judicial Magistrate of I Class Chittoor	F.I.R. No.154 of 2023 Dated: 11.09.2023 of Puthalapattu Police Station (Aacused No.1) C.C.No.1856/2023	S.S.to Accused	Section 341, 427, 353, 506 R/W 34 IPC, 109 IPC Section 3 PDPPA
8.	II Addl. Judicial Magistrate of I Class Chittoor	F.I.R. NO.155 of 2023 Dated: 11.09.2023 of Puthalapattu Police Station (Accused No.1) C.C.No.1699/2023	S.S.to Accused	Section 341, 427, 353, 506 R/W 34 IPC, 109 IPC, Section 3 PDPPA
9.	II Addl. Judicial Magistrate of I Class Chittoor	F.I.R. NO.157 of 2023 Dated: 11.09.2023 of Puthalapattu Police Station (Accused No.1) C.C.No. 1857/2023	S.S.to Accused	Section 341, 427, 353, 506 R/W 34 IPC, 109 IPC, Section 3 PDPPA
10.	II Addl.Judicial Magistrate of I Class, Chittoor	F.I.R. No.131 of 2023 Dated: 11.09.2023 of Thavanam palli Police Station (Aacused No.12) P.R.C.No.05/2024	S.S.to Accused	Section 304 II IPC
11.	Not Applicable	F.I.R. NO.150 of 2023 Dated: 11.09.2023 of Puthalapattu Police Station	-	Section 151 Cr.P.C

(B) Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of Court &date(s)of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
1.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

Sd/- K. MURALI MOHAN KALIKIRI
173 - PUTHALAPATTU (SC) Constituency

రాజ్యాంగ రక్షణకు కాంగ్రెస్‌ను గెలిపించండి

ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి టిక్కీ రాయల్

ఇంటింటి ప్రచారం చేపడుతున్న టిక్కీరాయల్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రాజ్యాంగ రక్షణకు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కీ రాయల్ కోరారు. గురువారం గుడిపాలలో ఇంటింట ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. కరపత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. హస్తం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా టిక్కీ రాయల్ మాట్లాడుతూ పేదలకు, రైతులకు బడుగు బలహీన వర్గాలకు మేలు చేసి వారిని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్ళేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. రైతులకు ఉచిత విద్యుత్తు, రైతు రుణమాఫీ, 104, 108, ఫీజు రీయింబర్స్మెంట్, ఇందిరమ్మ ఇళ్ల వంటివి కల్పిస్తామన్నారు. బడుగు బలహీన వర్గాలకు, రైతులకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు. నాయకులు నరేష్, ఉదయ్‌కుమార్, మధుకుమార్, సుమంత్, ఇజాక్‌బాబు, సురేష్, ఇక్బాల్ బాషా, షణ్ముగం, ప్రవీణ్, సిపిఐ పార్టీ నుంచి విజయ గౌరీ, ధనలక్ష్మి, సుబ్బయ్య, చక్రం చందన పాల్గొన్నారు.

ఏపీ ఆర్ సెట్ పరీక్షలు ప్రారంభం

- తొలిరోజు 85శాతం హాజరు
- ప్రశ్నపత్రం కోడ్‌ను విడుదల చేసిన వీసీ

ప్రజాశక్తి - క్యాంపస్

రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశానికి చేపట్టిన ఏపీ ఆర్ సెట్ 2023-24 పరీక్షలు గురువారం ప్రారంభం అయ్యాయి. ఈ దఫా ఏపీ ఆర్ సెట్ నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం ఎస్వీ యూనివర్సిటీకి అప్పగించింది. ఏపీ ఆర్ సెట్ 2023-24 కన్వీనర్‌గా ఎస్వీయూ ఫిజిక్స్ విభాగ ప్రొఫెసర్ బి. దేవ ప్రసాద రాజు వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలోని 17 కేంద్రాల్లో 10 వేల మందికి పైగా పరీక్షలకు హాజరు కానున్నారు. ఇందుకు సంబంధించిన ప్రశ్నా పత్రం కోడ్‌ను ఎస్వీ యూనివర్సిటీలో వీసీ ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఏపీ ఆర్ సెట్‌ను అత్యంత పారదర్శకంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఏపీ ఆర్ సెట్ దరఖాస్తుల స్వీకరణ, ప్రశ్నా పత్రాల రూపకల్పన, హాల్ టికెట్ల జారీ, పరీక్షా కేంద్రాల ఏర్పాటు, పరీక్షా కేంద్రాల్లో సదుపాయాలు చాలా ప్రామాణికంగా ఉన్నాయని కితాబిచ్చారు. ఎలాంటి తప్పిదాలకు చోటు లేకుండా ప్రతిష్టాత్మకంగా ఏపీ ఆర్ సెట్ నిర్వహణలో కీలక భూమిక పోషించిన కన్వీనర్ ప్రొఫెసర్ దేవప్రసాదరాజు కషిని ప్రశంసించారు. ఎస్వీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హుస్సేన్ ప్రశ్న పత్రం సెక్యూరిటీ కోడ్ ను విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ.. పరిశోధన కోర్సు పీహెచ్.డీలో ప్రవేశానికి ఏపీ ఆర్ సెట్ నిర్వహించడం జరుగుతూ ఉంటుందన్నారు. ఎంతో నమ్మకంతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్వీ యూనివర్సిటీకి ఏపీ ఆర్ సెట్ -2023-24 నిర్వహణ బాధ్యతలను అప్పగించినందుకు కతజ్ఞతలు తెలిపారు. కన్వీనర్ ప్రొఫెసర్ బి. దేవప్రసాదరాజు మాట్లాడుతూ హైదరాబాదుతో పాటు రాష్ట్రంలోని ఎంపిక చేసిన 17 కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు తెలిపారు. 85 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని చెప్పారు. వేసవి తీవ్రతను దష్టిలో ఉంచుకుని పరీక్షా కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని నియమించి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని అన్నారు. ఈ నెల 20 వ తేదీ నాటికి ఫలితాలు విడుదల చేస్తామన్నారు. జూన్ లో అడ్మిషన్లు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ విజయ భాస్కర్ రావు, ప్రొఫెసర్ హేమ, ప్రొఫెసర్ కుసుమ హరినాథ్ పాల్గొన్నారు.

ప్రశ్నపత్రం కోడ్‌ను విడుదల చేస్తున్న ఎస్వీయూ వీసీ ప్రొఫెసర్ శ్రీకాంత్‌రెడ్డి, ఆర్‌సెట్ కన్వీనర్ బి.దేవప్రసాదరాజు

రేపు పలమనేరుకు జగన్మోహన్‌రెడ్డి రాక

ప్రజాశక్తి - పలమనేరు: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శనివారం పలమనేరు కు రానున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్‌పి, జిల్లా పోలీసు అధికారులు పలమనేరుకు గురువారం వచ్చి స్థలాన్ని పరిశీలించారు. ఎంబిటి రోడ్డులో రోడ్డుషో స్థలాన్ని, గంగవరం మండలం శ్రీసాయి చైతన్య జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించారు. పలమనేరు వైసిపి అభ్యర్థి వెంకటేగౌడతో పాటు డిఎస్‌పి మహేశ్వర్‌రెడ్డి, సిఐ చంద్రశేఖర్, ఎస్ఐ సహదేవి, శివశంకర్, గంగవరం మండల సిఐ చిన గోవిందు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ చాముండేశ్వరి సుధాకర్, ఎఎంసి ఛైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

దాచూరి రామిరెడ్డి సేవలు మరువలేనివి

- యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సరిత

రామిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: దాచూరి రామిరెడ్డి సేవలు మరవలేనివని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సరిత అన్నారు. గురువారం దాచూరి రామిరెడ్డి 8వ వర్ధంతి కార్యక్రమం మండల యూత్ అధ్యక్షులు మొగిలయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల కోసం యుటిఎఫ్ ప్రారంభించి ఉపాధ్యాయ సంఘాలు ఏర్పాటు వారి సమస్యలపై పోరాడారని, అది గుర్తించిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా శాసనమండలికి ఎంపిక చేశారన్నారు. ఆయన ఉపాధ్యాయుల కోసం చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను సాధిస్తామని ప్రతిజ్ఞ చేశారు. మొదట ఆయన చిత్రపటానికి నివాళులర్పించి జోహార్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు భరత్ భూషణ్, బాలాజి, బాషా, దేవరాజులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు పరిష్కరిస్తాం: కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిల్లాలో పలమనేరు, కుప్పం, పూతలపట్టు నియోజకవర్గాలలో తాగునీటి ఎద్దడి ఉందని, వీలైనంత త్వరగా పరిష్కరిస్తున్నామని కలెక్టర్ షన్మోహన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో ఆయన మాట్లాడుతూ జిల్లాలో దాదాపుగా 5600 పిడబ్ల్యుడి సోర్సెస్ ఉన్నాయని, ఇందులో దాదాపు 502సోర్సెస్ మరమ్మత్తుకు గురి కావడం జరిగిందన్నారు. వాటి మరమ్మతు చేయించడం జరుగుతున్నదని తెలిపారు. కొన్ని ప్రదేశాలలో రైతుల నుంచి కూడా తాగునీటికి అవసరమైన నీటిని సేకరించి పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. మరికొన్ని చోట్ల ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నట్లు వివరించారు.

కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్‌బాబు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రంలో కూరగాయల సంతలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్‌బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి సంతలోకి వచ్చిన రైతులను కలిసి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రవేశపెట్ట బోయే పథకాలను వివరించారు. హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్ పాల్గొన్నారు.

అంగేరి పుల్లయ్యకు మాతృ వియోగం

సీపీఎం నేతల నివాళి

అంగేరి లక్ష్మమ్మ (ఫైల్‌ఫోటో)

నివాళి అర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్యకు మాతృ వియోగం కలిగింది. పుల్లయ్య మాతమూర్తి అంగేరి లక్ష్మమ్మ (80) గురువారం తుది శ్వాస విడిచారు. లక్ష్మమ్మ గత కొంతకాలంగా వద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో రాజీవ్ నగర్ లోని పుల్లయ్య నివాసంలో తుది శ్వాస విడిచారు. లక్ష్మమ్మ మతదేహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, నేతలు సాయి లక్ష్మి, జయచంద్ర, ఈశ్వరి, హరినాథ్, సుబ్రమణ్యం, గంధం మణి, పెనగడం గురవయ్య, సంక్రాంతి వెంకటయ్య, రాపూరు సుబ్రమణ్యం, వేణు, రాజా తదితర నేతలు నివాళి అర్పించారు. లక్ష్మమ్మ అంత్యక్రియల్లో పాలుపంచుకున్నారు. పుల్లయ్యను పరామర్శించి ధైర్యం నింపారు.

ప్రచారంలో దూసుకుపోతున్న దగ్గుమళ్ళ, మురళిమోహన్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్, పూతలపట్టు: ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. గురువారం పూతలపట్టు నియోజకవర్గంలోని పేటమిట్టలో ఆ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మురళీ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు పాల్గొన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి గల్లా అరుణకుమారి, ఆమె భర్త.. పారిశ్రామిక వేత్త గల్లా రామచంద్ర నాయుడు నివాసానికి వెళ్లి.. తమ గెలుపుకు సహకరించాలని కారారు. ఉమ్మడి అభ్యర్థులు ప్రసాదరావు, మురళీమోహన్ కరపత్రాలను అందజేశారు. అక్కడ గల్లా అరుణకుమారి దంపతులు కాసేపు రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ప్రసాదరావు, మురళీమోహన్ గెలుపునకు ఎలాంటి డోకా లేదని, తమ వంతు సహకారం ఉంటుందని భరోసానిచ్చారు. అనంతరం అక్కడే ఉన్న కోదండరామలయాన్ని రామచంద్ర నాయుడుతో కలిసి సందర్శించారు. స్వామివారి దర్శన అనంతరం అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందించారు.

మార్కెట్లోకి 'ఇసుజు' లైఫ్ స్టైల్ పికప్ మోడల్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ ఇసుజు మోటార్స్ ఇండియా కంపెనీ నూతనంగా లైఫ్ స్టైల్ పిక్ అప్ మోడల్ కారును మార్కెట్లోకి విడుదల చేసినట్లు ఆ సంస్థ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ టోరు కిషిమోటో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నూతన ఉత్పత్తిలో ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, హిల్ డిసెంట్ కంట్రోల్, హిల్ స్టార్ట్ అసిస్ట్ యొక్క యాక్టివ్ సేఫ్టీ సిస్టమ్స్ ఇప్పుడు మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ మోడల్‌లలో ప్రవేశపెట్టబడ్డాయి. రోడ్డుపై పట్టు కోల్పోతున్న చక్రాన్ని గుర్తించిన తర్వాత ఆటోమేటిక్‌గా బ్రేకులు వర్తింప జేసే ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్స్, రోడ్డు ట్రాక్షన్ కోల్పోవడం వల్ల వాహనం బయటకు వెళ్లకుండా నిరోధించడంలో సహాయపడే ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, ఓవర్-స్పీడ్‌ను నివారించడానికి వాహన పరిధిని 4 నుండి 30 కి.మీ/గం వేగంతో నిర్వహించే హిల్ డిసెంట్ కంట్రోల్ , వాలు పైపు డ్రైవింగ్ చేసేటప్పుడు ఆ సమయం లో వెనుక ఢీకొనే అవకాశాలను తగ్గించే హిల్ స్టార్ట్ అసిస్ట్ ఎంతగానో తోడ్పడతాయి అన్నారు. పూర్తిగా దేశీయంగా ఉత్పత్తి చేస్తున్న ఇది, దేశంలోని రహదారులు, వినియోగదారులకి తగ్గట్టుగా ఉంటుందన్నారు. దీనిని వినియోగాలు సద్వినియోగం చేసుకోవాలని. టెస్ట్ డ్రైవ్‌ను బుక్ చేసుకోవడానికి ఇసుజు వెబ్సైట్ని సందర్శించవచ్చు. మరింత సమాచారం కోసం 1800 4199 188 (టోల్ ఫ్రీ)ని సంప్రదించాలని సూచించారు.

అభివృద్ధి చేస్తాం.. ఆదరించండి: మాజీ మంత్రి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు అభివృద్ధికి టీడీపీ చిరునామా అని మాజీ మంత్రి అమరనాథరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రాయలపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం రోడ్ షో నిర్వహించి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రవే శపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు మహిళలకు ఎంతో ఆమోద యోగ్యంగా ఉన్నాయన్నారు. ప్రజలు టీడీపీ ప్రభుత్వం రావాలని ఎదురుచూస్తున్నారని అన్నారు. రాయలపేటలో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు తమ ప్రభుత్వ హయాంలో అన్ని అనుమతులు వచ్చినా దాన్ని పూర్తి చేయలేదని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గతంలో మాదిరి జగన్మోహన్ రెడ్డి గులకరాయి డ్రామాలు ఆడుతున్నారని ప్రజలందరూ గ్రహించాలని అన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో దోపిడీలు తప్పుడు కేసులు పెడుతూ అభివృద్ధిని విస్మరిస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయకుండా వాయిదాలు వేస్తూనే ఎన్నికలకు వెళ్తున్నారని అన్నారు. ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఆనంద్ కుమార్ పలువురు పాల్గొన్నారు.

టీడీపీలో పలువురి చేరిక

ప్రజాశక్తి-పలమనేరు: పట్టణానికి చెందిన జేఎఫ్‌టి మండి యజమాని, మాజీ సదర్ జాఫర్, లారీ వర్కర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జిలాని అలియాస్ జీలుభయ్, వారి అనుచరులు గురువారం టీడీపీలో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి అమర్నాథరెడ్డి సమక్షంలో వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

పదేళ్ల బీజేపీ పాలనలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

- నగరి కాంగ్రెస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పదేళ్ల బీజేపీ పాలనలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నగరి ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్‌రెడ్డి అన్నారు. గురువారం వడమాలపేట మండలంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలు ఆదరించి కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంతో పేద ప్రజలందరికీ మేలు జరుగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ ఆర్.బాబు, డీసీసీ జనరల్ సెక్రటరీలు ఢిల్లీ, మాజీ రూరల్ బ్యాంక్ చైర్మన్ నాగేశ్వరరావు, చిరంజీవి రెడ్డి, ఎస్సీ నాయకులు రత్నం, నగరి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ రజనీదేశప్ప, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రెసిడెంట్ దివాకర్, సుమన్, వెంకటేష్ పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: నగరి రూరల్ మండలం వెంకన్న కండ్రిగలో వైసిపి చెందిన 9వ వార్డు సభ్యుడు ప్రవీణ్‌యాదవ్, శేషాద్రియాదవ్, జయచంద్ర యాదవలు నగరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన భానుప్రకాష్ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి అండగా ఉంటానన్నారు.

చంద్రబాబు సీఎం కావాలని పూజలు

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: చంద్రబాబు సీఎం కావాలని బంగారుపాళ్యం మండలంలోని తగ్గువారిపల్లి పంచాయతీలో దండు మారెమ్మ ఆలయంలో మండల తెలుగుదేశం అధ్యక్షులు జయప్రకాష నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కొబ్బరికాయలు కొట్టారు. ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో ఏపీలో అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని చంద్రబాబు సీఎం కావాలని మొక్కులు చెల్లించుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జయచంద్ర నాయుడు, ప్రకాష్ నాయుడు, అంబికమ్మ, కమల్‌నాథ్ రెడ్డి, శ్రీనివాసులు, లోకనాథం నాయుడు, వంశీ చౌదరి, గాయత్రి పాల్గొన్నారు.

ఐటిహబ్‌గా చిత్తూరు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఐటి కంపెనీ ప్రతినిధులు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: వైసీపీ అభ్యర్థి విజయానందరెడ్డి సహకారంతో చిత్తూరు ఐటి హబ్‌గా మార్చేందుకు కృషి చేయనున్నట్లు ఎన్ఆర్ఐ ఐటి కంపెనీల ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపేంద్రకుమార్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐటి కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ చిత్తూరు ఐటి హబ్ ఏర్పాటుకు మంచి అవకాశాలున్నాయని చైన్న-బెంగుళూరు జాతీయ రహదారి విస్తరణ కలసి వచ్చే అవకాశాలన్నారు. ఎంపి రెడ్డప్ప మాట్లాడుతూ చిత్తూరుకు బుల్లెట్ ట్రైన్, రోడ్లు విస్తరణ పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో సహకరిస్తుందన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గ పరిసర ప్రాంతాల్లో ఐటి హబ్ ఏర్పాటు, పరిశ్రమ ద్వారా 30నుంచి 40వేల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఏర్పాడతాయన్నారు. ఐటి హబ్ ఏర్పాటుకు ఇతర దేశాల్లో ఐటి కంపెనీలు ఏర్పాటు చేసిన దిగ్గజాలు ముందుకు రావడం అభినందనీయమన్నారు.

వైసీపీ ప్రచారం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరో సారి ఆశీర్వదించి సీఎం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీసీసీబీ ఛైర్మన్ రెడ్డెమ్మకృష్ణమూర్తి కోరారు. గురువారం ఎంపీపీ రెడ్డెప్ప ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పలమనేరు ఎమ్మెల్యేగా వెంకటేగౌడను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

అభ్యర్థుల ఖర్చులు ఎప్పటికప్పుడు ఆడిట్

- ఎన్నికల వ్యయ పరిశీలకులు శంకర్ ప్రసాద్ శర్మ

సమావేశంలో మాట్లాడుతున్న వ్యయ పరిశీలకులు శంకర్ ప్రసాద్ శర్మ

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఎన్నికల నియమావళి ప్రకారం పోటీలో ఉన్న అభ్యర్థులు వ్యయ వివరాలను ఎప్పటికప్పుడు ఆడిట్ చేయించు కోవాలని 25-చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గంకు సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు శంకర్ ప్రసాద్ శర్మ పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ ప్రసాద్ శర్మ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల వ్యయ వివరాలను ఎప్పటికప్పుడు ఆడిట్ చేయించుకోవాలన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి అభ్యర్థులు రూ.95లక్షలకు మించి ఖర్చు చేయడానికి వీలు లేదన్నారు. ఎన్నికల కమిషన్ ఆమోదించిన రేట్ల ప్రకారం ఖర్చులు చూపించాలని సూచించారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నిబంధనల ప్రకారం ఖర్చుల వివరాలను వారికి ఇచ్చిన నమూనాలో రోజువారిగా రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ఏజెంట్లు సదరు ఎన్నికల ఖర్చు వివరాలను పరిశీలన నిమిత్తం ఎన్నికల వ్యయ పరిశీలకులకు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నా అక్కడికక్కడే నివృత్తి చేసుకోవాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన సమయంలో ఖర్చును అభ్యర్థి ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందన్నారు. అంతక మునుపు పార్టీ ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ బి.పుల్లయ్య, ఎక్స్పెండిచర్ బృందం అధికారులు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ఏజెంట్లు పాల్గొన్నారు.

మానిటరింగ్ వ్యవస్థ పనితీరు బాగుంది

- జనరల్ అబ్జర్వర్ షాదిక్ ఆలం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వివిధ ప్రసార మాధ్యమాలలో ప్రసారమయ్యే అడ్వర్టైజ్మెంట్లు, పెయిడ్ వార్తలపై మానిటరింగ్ వ్యవస్థకు ఏర్పాటు చేసిన ఎంసిఎంసి మానిటరింగ్ విభాగం పనితీరు బాగుందని నగరి అసెంబ్లీ, జీడి నెల్లూరు నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ కైలాష్ వాంఖడే, చిత్తూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ షాదిక్ ఆలంలు పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటైన ఎంసీఎంసీ మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ విభాగంను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షన్మోహన్‌తో కలిసి పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన అమలుకు సంబంధించి వివిధ చానల్స్‌లో ప్రసారమయ్యే పెయిడ్ వార్తలు, రాజకీయ ప్రకటనలకు సంబందించి ఎంసిఎంసి ప్రీసర్టిఫికేషన్‌లో భాగంగా నిర్వహిస్తున్న పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంసిఎంసి విభాగంలో రెండు షిఫ్టులలో విధులు నిర్వర్తించేందుకు సిబ్బందిని కేటాయించడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీల ప్రకటనల నిమిత్తం ప్రీ సర్టిఫికేషన్ తీసుకోవడం జరుగుతున్నదని, దీనితో పాటు ప్రతిరోజు వివిధ దినపత్రికలలో వచ్చే వార్తలలో పెయిడ్ న్యూస్‌ను గుర్తించడం, అడ్వర్టైజ్మెంట్లను ఎక్స్పెండిచర్ కింద బుక్ చేయడం జరుగుతున్నదని అందుకు సంబంధించిన రికార్డులతో పరిశీలకులకు కలెక్టర్ వివరించారు. దీనితో పాటు చిత్తూరు జిల్లాకు సరిహద్దుగా ఉన్న 21చెక్ పోస్టులలో 24/7 సీసీ కెమెరాల ద్వారా నిఘా వ్యవస్థను పగడ్బందీగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీన్ని నిరంతరం మానిటరింగ్ చేయడం జరుగుతున్నదని కలెక్టర్ వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ డి.హిమ వంశీ, డిఆర్ఓ బి పుల్లయ్య, ఎంసిఎంసి నోడల్ అధికారి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గురజాలను గెలిపించండి: సతీష్ వేమన

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్‌ని గెలిపించాలని తానా మాజీ అధ్యక్షుడు సతీష్ వేమన కోరారు. ఈ మేరకు గురువారం బివి రెడ్డి కాలనీలోని గురజాల జగన్మోహన్ నివాసానికి విచ్చేసిన సతీష్ వేమన గురజాలను ఆత్మీయ ఆలింగణం చేసుకొని, ఎమ్మెల్యేగా గెలిపిస్తామని చెప్పారు. చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధికి తానా ఆధ్వర్యంలో కృషి చేస్తామని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. సతీష్ వేమన వెంట పలువురు ఎన్ఆర్ఐలు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చూపిస్తా..: శివశంకర్

ప్రజాశక్తి-పలమనేరు: ప్రజలందరూ ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి ఎంటో చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థి బీవీఎం శివశంకర్ కోరారు. గురువారం పలమనేరులో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కుల మతాలకు అతీతంగా పేదల ప్రజలందరికీ మేలు చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పేదలకు సంక్షేమం, అభివృద్ధి పథకాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. మరో సారి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇస్తే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరు నియోజకవర్గంలో వైసిపి పార్టీకి షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. గురువారం వైసీపీలో క్రియాశీలకంగా ఉన్న పలువురు నేతలు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ జిల్లా అధ్యక్షుడు పులివర్తినాని, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గురజాల మహాదేవ సందీప్‌ల ఆధ్వర్యంలో చంద్రగిరి పర్యటనకు విచ్చేసిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. నగరానికి చెందిన లోకేష్ రెడ్డి, గుడిపాల మండలానికి చెందిన వాణి, ఎంపీటీసీ విప్ గోళ్ళ హరి ప్రసాద్ చౌదరి తన అనుచరులతో కలిసి టిడిపిలో చేరారు.

బలహీన వర్గాలకు మేలు చేస్తాం..

- నాన్న చేసిన అభివృద్ధిని చూసి మా అక్కను ఆదరించండి
- ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం కుమార్తె ప్రతిభా గాంధీ

ఎన్నికల ప్రచారంలో ప్రతిభా గాంధీ

ప్రజాశక్తి-కార్వేటినగరం: రాష్ట్రంలో జగనన్న బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండి వారి అభ్యున్నతికి నిత్యం కృషిచేస్తున్నారని డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తె ప్రతిభా గాంధీ అన్నారు. గురువారం మండలంలోని గాజంకి పంచాయతీలో ఎంపీపీ లతబాలాజీ, సర్పంచ్ హరోహరరెడ్డి, ఎంపీటీసీ రాధికారెడ్డితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభా గాంధీ.. మాట్లాడుతూ సీఎం జగనన్న అధికారం చేపట్టిన తర్వాత కుల, మతం చూడకుండా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అమలు చేసి అండగా నిలిచారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి సీఎంగా జగన్మోహన్రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. జీడీ నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మీని, ఎంపీగా రెడ్డెప్పను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్‌రాజు, ధనంజయవర్మ, ధనంజయరెడ్డి, కార్తీక్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, రాజారెడ్డి, క్రిష్ణయ్య, ప్రభాకర్ రెడ్డి, ఢిల్లీ, దాము, నందకుమార్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రచారం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని యనమలమంద, పల్లాలు పంచాయతీలో గురువారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థి డాక్టర్ థామస్ తన స్థాయిని తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. వ్యక్తిగత విమర్శలు చేయడం తగదన్నారు.

టీడీపీ ప్రచారం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని అగ్గిచేనుపల్లి పంచాయతీలో టీడీపీ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి థామస్‌ను గెలిపించేందుకు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. థామస్ గెలిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు లోకనాథ్‌రెడ్డి, మోహన్ మురళి, చెంగల్‌రాయులురెడ్డి, రవి, బుజ్జిబాబు, శివకుమార్, దామోదర్ రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ఆర్‌బీకే సెంటర్‌లో గురువారం రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశారు. మండలానికి 1970క్వింటాళ్ల విత్తనాలు రావాల్సి ఉండగా 740క్వింటాళ్లు మాత్రమే వచ్చాయని 1230 క్వింటాళ్లు రావాల్సి ఉందని వ్యవసాయాధికారి గీత తెలిపారు. కాగా రైతులకు విత్తనాల బస్తాలను గురువారం పంపిణీ చేశారు.